





Kokku Ashok Kumar
Ph : 9866192761

## అన్ని రకాల ఉద్యానవన పంటలు/మామిడి తోటల యాజమాన్యం

### ప్రతి నెల చేయవలసిన కార్యాచరణ

**పంట హార్వెస్ట్ చేసిన తర్వాత నీటి తడులు బాగా ఇవ్వాలి. అమృత ద్రావణము రెండుసార్లు డ్రిప్ ద్వారా లేక కాలువద్వారా ఇవ్వాలి .**

**జూలై మాసంలో ఎండు కొమ్మలు కొంకిడి కర్రతో కత్తిరించి అంటే తొలగించి, మామిడి చెట్లను బాగ ప్రూనింగ్ చెయ్యాలి .**

**అడ్డదిడ్డంగా ఉన్నా పెద్ద కొమ్మలు లు మరియు తూర్పు పడమర లో ఉన్న ఒక్కొక్క పెద్ద కొమ్మను, నిటారుగా ఉన్న పై కొమ్మను కూడా తొలగించాలి. ఈ మూడు కొమ్మలు తొలగించడం వల్ల మామిడి మొక్కకు సమృద్ధిగా గాలి ,సూర్య రష్మీ సోకుతుంది.**

**తొలగించిన కొమ్మల ఆకులు మొత్తం పండి రాలిపోయిన తరువాత సన్నపు పొరక రాలగొట్టి కనీసం ఒక వారం తరువాత కొమ్మలను తొలగించి వంట చెరుకు గా వాడడానికి అమ్మివేయాలి.**

20 **సం. దాటినా పెద్ద వృక్షాలను, కాయల దిగుబడి తగ్గినవి, కొమ్మలు ప్రక్క చెట్లలోని కి చొచ్చుకొని పోయినవి** alternative **గా అంటే ఒక చెట్టును తప్పించి ఒకటి** Drastic Prueining **చేయాలి. అంటే తల్లి చెట్టు మొదలు వదిలి పై** branches **మొదలు పైన కనీసం ఒక్క ఫీట్/ అడుగు ఒక అంగుళం వాలుగా** Prueining saw **రంపము తో జాగ్రత్తగా కత్తిరించాలి.** Drastic Prueining **కు మన లోకల్లో కలప అమ్మేవారు మనకు ఎదురు డబ్బులు ఇచ్చి వాళ్లే తీసుకువెళ్తారు.**

కత్తిరింపు జరిపిన కొమ్మ భాగము పై అమృత ద్రావణము డాక్టర్ సాయిల్ లో కలిపి లేదా సున్నం మైలతుత్తం కలిపి మనము స్వయంగా తయారు చేసుకున్న కాపర్ ఆక్సి క్లోరైడ్ తో పేస్ట్ తయారు చేసుకుని వెంటనే చిక్కగా పోయాలి. మొండాల పై ఆరు నెలలలో కొత్త కొమ్మలు గుబురుగా పెరుగుతాయి, వీటిలో బలమైన కొన్ని కొమ్మలు వదిలి మిగతా వాటిని pruning secateur తో కత్తిరించుకోవాలి. వీటికే  కొత్త మామిడి వంగడాల కొమ్మలు కూడా అంటు కట్టుకోవచ్చు. మన ప్రాంతములోనే మార్కెటింగ్ చేసుకోగలిగితే  ఎక్కువ దిగుబడి వచ్చే రకాలనే అంటు కట్టుకోవాలి. మూడు సం.లో  పూర్తి  కాత వస్తుంది.


తోట మొత్తం ఒకసారి దున్ని పచ్చి రొట్ట విత్తనాలు ఎన్ని రకాలు దొరికితే అన్ని రకాలు సేకరించి విత్తనశుద్ధి VAM/డాక్టర్ సాయిల్ తో చేసుకుని ఎకరాకు కనీసము 25 kg లు చల్లుకోవాలి.

వర్షాలు తగ్గుముఖం పట్టగానే  నవంబర్ మాసం లోగా రోటోవేటర్ తో పచ్చి రొట్టను కలియ దున్ని ఉలవలు పిల్లి పెసర చల్లుకోవాలి. తరువాత మళ్ళీ దున్నకూడదు లోతు దుక్కులు చేయకూడదు, MV plough ఎట్టి పరిస్థితులలో వాడకూడదు. ఈ పంటను తోటలో అలాగే వదిలి వేయాలి ఫలసాయము తీసుకోవచ్చు, పశువుల మేతకు ఉపయోగించుకోవచ్చు.

చెట్ల మొదళ్ల కు సున్నము లో మైలతుత్తం కలిపి మూరెడు పైగా పెద్ద బ్రష్ తో చుట్టూ పూసుకోవాలి. దానిపైనే జానెడు లోపు బైండింగ్ టేప్ చుట్టుకుంటే నెలలో పెరిగే లార్వా/నిక్కుడు పురుగులు పైకి పాకకుండా కాపాడుకోవచ్చు.

మామిడి పూత వచ్చే ముందు అమృత ద్రావణం చెట్టు మొత్తం తడిసేలాగా తప్పనిసరిగా EPFs సూక్ష్మజీవన క్రిమి సంహారకాలు NSKE50000ppm తో కలిపి పిచికారి చేసుకోవాలి.

పూత , పిందె, కాయల పై అమృత ద్రావణము  పిచికారి చేసుకోవాలి. అన్ని పోషకాలతో సహా ఎలాంటి చీడపీడలు సోకకుండా 💯 శాతము దిగుబడి సాధించవచ్చు .




రసాయనాలు వాడిన పంటల కంటే 10 శాతం ఎక్కువ దిగుబడి ఎక్స్పోర్ట్ వెరైటీ సాధించవచ్చు.


మామిడి మొక్కలకు పూత వచ్చే వరకూ నీరు ఇవ్వకూడదు, పూత రాగానే నీటితోపాటు పది రోజులకు అమృత ద్రావణము ఇవ్వాలి.

ఒక ట్రాక్టర్ పేడ మూడు టన్నులు ఏ రకమైన సరే మనకు తక్కువ ధరకు దొరకినది సేకరించి డాక్టర్ సాయిల్ గా తయారు చేసుకుని ఐదు ఎకరాలకు చెట్టుకు 10 kg ల చొప్పన నవంబర్ నెల లో వేసుకుంటే చాలు.

రైతులు స్వయముగా నానో ప్లాంట్ ఏర్పరచుకుని , డాక్టర్ సాయిల్ తయారు చేసుకుని ఫెర్టిలైజర్ షాప్ కు వెళ్ల కుండా ఏలాంటి రసాయనాల అవసరము రాకుండా ఒక ట్రాక్టర్ పేడ ఖర్చుతో ఒకరే సులువుగా సేద్యం చేసుకోవచ్చు.

నేను అప్పుడప్పుడు తోటకు వెళ్తూ మా ఒక్క పాలేరుతో చాలా తక్కువ ఖర్చు తో 10 ఎకరాల సేద్యం చేస్తున్నాను. మా మామిడి తోటలో చెట్ల మధ్య అల్లం,పసుపు కూడ పండిస్తున్నాం.

ఇదే పద్ధతి లో అన్ని రకాల ఉద్యాన పంటల సాగు చేసుకోవచ్చు. నిమ్మ, బత్తాయి, దానిమ్మ,జామ,కొబ్బరి, కోకో, ఆయిల్ పామ్,బొప్పాయి పంటలకు వాటి సీసన్ అనుసారం కత్తిరింపులు మొదలగునవి చేసు కోవాలి






**మీరు స్వయంగా అతి తక్కువ కర్చు తో మీ ఇంటి వద్ద లేదా పొలములో నే సహజ సేంద్రియ వనరులను తయారు చేసుకోవాలి, అన్ని రకాల పద్దతులను నేను** video **లో పెట్టాను క్రింది లింక్స్ లో చూడగలరు. మొదటగా** YouTube Channel Subscribe **చేయండి.**

1) YouTube Channel :
https://www.youtube.com/c/NaturalFarmingSolutionsAshokKumar/?sub_confirmation=1

2) Website: http://www.ashokanaturals.in

3) డాక్టర్ సాయిల్ : https://youtu.be/oqSojxsZ-mk

4) EPF's : https://youtu.be/XdkmIk4COys

5) EPB's : https://youtu.be/v7ykcjYWNQY

6) NSKE / OSKE 50000 ppm : https://youtu.be/a2KAYHkdG6c

7) అమృత ద్రావణం : https://youtu.be/Khl29ZdOqHM

8) ఆర్గానిక్ UREA : https://youtu.be/rVVFltk2ots

Kokku Ashok Kumar.
Hyderabad.
Ph. +91 98661 92761